ఆర్బీఐ రిపోర్టు కాంగ్రెస్‌కు చెంపపెట్టు



దివ్యంగా వెలుగుతున్న తెలంగాణ.. ఇది దివాలా తీసిన రాష్ట్రం కాదు

కేసీఆర్ పాలనలోనే గణనీయ అభివృద్ధి.. 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్'తో వెల్లడి

- దీనిపై కాంగ్రెస్ మంత్రులు ఏమంటారు?
- వారిది అబద్ధాల ప్రచారం అని తేలిపోయింది
- బురద చల్లబోయి అందులోనే ఇరుక్కున్నారు
- వారి దుష్ప్రచారంతో రాష్ట్రం పరువుపోయింది
- ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి: హరీశ్‌రావు

> కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ అప్పుల కుప్ప అంటూ రాష్ట్ర పరపతిని, పరువును దిగజార్చారు. రాష్ట్ర పెద్దగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం దివాలా అని ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌పై బురద జల్లబోయి తానే బురదలో ఇరుక్కున్నారు. -మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని అబద్ధపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు నివేదిక చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి టీ హరీశ్ రావు పేర్కొన్నారు. అబద్ధాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అవే అబద్ధాలను ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నదని మండిపడ్డారు. ఆ అబద్ధాలతోనే బీఆర్ఎస్‌పై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఆర్బీఐ నివేదికతో పదేండ్ల తెలంగాణ అభివృద్ధి, ఆర్థిక పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ మంత్రులు చేస్తున్నది దుష్ప్రచారం అని తేలిపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం కాదు, దివ్యంగా వెలుగుతున్నదని ఆర్బీఐ తేల్చిచెప్పిందని స్పష్టంచేశారు. సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు గురువారం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో సంపదను సృష్టించామని, దాన్ని రెట్టింపు చేయడమెలాగో కేసీఆర్ యావత్తు దేశానికి చూపించారని అన్నారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రతి రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని చెప్పారు. ఈ విషయాన్ని ఆర్బీఐ విడుదల చేసిన 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ -2024'లోని గణాంకాలు కండ్లకు కట్టినట్టు వివరించాయని తెలిపారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో పెరిగిన జీఎస్డీపీ, తలసరి ఆదాయం, విద్యుత్తు వినియోగం, సాగు విస్తీర్ణం, వ్యవసాయం, అటవీ విస్తీర్ణం, మూలధన వ్యయం, ఉపాధి అవకాశాలు ఇలా అన్నింటా తెలంగాణ రికార్డు సృష్టించి, అభివృద్ధికి అర్థమేమిటో చూపించిందని అన్నారు. కేసీఆర్ ఘనతకు, తెలంగాణ పదేండ్ల అభివృద్ధికి ఇంతకుమించిన తార్కాణం ఇంకేముంటుందని ప్రశ్నించారు. ఆర్బీఐ రిపోర్టుపై కాంగ్రెస్ నేతలు ఏమంటారు? అని ప్రశ్నించారు. సీఎం దివాలా వ్యాఖ్యలతో రాష్ట్రానికి పెట్టుబడులు ఆగిపోయాయని, ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయని, ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని అన్నారు. రాష్ట్ర ప్రగతిని దెబ్బతీశారని, పురోగమనంలో ఉన్న రాష్ట్రం నేడు తిరోగమనంలో పయనిస్తున్నదని వ్యాఖ్యానించారు.

సంపద సృష్టించాం.. పేదలకు పంచాం

పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆస్తులు సృష్టించాం...సంపద పెంచాం..పేదలకు పంచామని హరీశ్‌రావు చెప్పారు. మా పాలన తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్ల ఆస్తులను సమకూర్చిన వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే వెలుగు చూడనివ్వడం లేదని అన్నారు. కాళేశ్వరానికి రూ.94 వేల కోట్లతో లక్షల కోట్ల విలువైన ఆస్తులను సాధించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మిషన్ భగీరథకు రూ.28 వేల కోట్లు, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం రూ.27,554 కోట్లు, సీతారామ ప్రాజెక్టు రూ.8056 కోట్లు, దేవాదుల ప్రాజెక్టు రూ. 6000 కోట్లు, సమ్మక్క సాగర్ రూ. 2000 కోట్లు, మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల కోసం రూ.4,000 కోట్లు ఖర్చు చేసి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగు నీరందించామని వివరించారు. తమ ప్రభుత్వ హాయంలోనే తుమ్మిళ్ల, భక్త రామదాసు ప్రాజెక్టులు పూర్తి కావచ్చాయని అన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా 8,200 కిలోమీటర్లు డబుల్‌లైన్, 321 కి.మీ ఫోర్‌లైన్, 382 బ్రిడ్జిలను బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిందని తెలిపారు. దేవాలయాలను కట్టడానికి రూ.2,800 కోట్లు, రైతుబంధుకు రూ.72,972 కోట్లు, రైతు బీమా రూ.6,800 కోట్లు, రైతు రుణమాఫీ రూ. 29 వేల కోట్లు, ఉచిత కరెంట్‌కు రూ.61వేల కోట్లు, గొర్రెల పంపిణీకి రూ.5 వేల కోట్లు, ఆసరా పింఛన్లకు రూ.61 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రేవంత్‌రెడ్డి కూర్చుంటున్న డాక్టర్ సచివాలయం కట్టించింది వాస్తవం కాదా? అని అడిగారు. పటిష్టమైన భద్రత కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ఒక నర్సింగ్ కాలేజీ, ఒక కలెక్టరేట్, ఒక ఎస్పీ ఆఫీస్, వెయ్యికి పైగా గురుకులాలు నిర్మించామని చెప్పారు. 68 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న వరి ఉత్పత్తిని, 2 కోట్ల మెట్రిక్ టన్నులకు పెంచినామన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇంత అభివృద్ధి జరిగినా, వీరు తెలంగాణ దివాలా రాష్ట్రమని దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంపై ఈ దుష్ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు వేలేటి రాదాకృష్ణ శర్మ, నాయకులు రాజనర్సు, సాయిరాం, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్, తదితర నాయకులు ఉన్నారు.

> గత డిసెంబర్‌లో కాంగ్రెస్ సర్కారు విడుదల చేసిన శ్వేతపత్రం అబద్ధాల కరపత్రమని ఇప్పుడు ఇంకా స్పష్టంగా తేలిపోయింది. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పులు రూ.7 లక్షల కోట్లకు చేరాయన్న రేవంత్ ప్రభుత్వ ప్రకటన వాస్తవదూరమని రుజువైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన అప్పు కేవలం రూ.3,22,499 కోట్లు మాత్రమేనని ఆర్బీఐ రిపోర్టు పేర్కొంటున్నది. - హరీశ్‌రావు

ఆర్‌బీఐ రిపోర్టుతో పటాపంచలు...



కాంగ్రెస్ మంత్రులు రాష్ట్రం అప్పుల కుప్ప అని పదేపదే గోబెల్స్ ప్రచారం చేశారని, కానీ ఆర్బీఐ రిపోర్టుతో వారి అబద్ధాలు పటాపంచలయ్యాయని హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఏర్పడే నాటికి గత ప్రభుత్వాలు వారసత్వంగా ఇచ్చిన అప్పు రూ.72,658 కోట్లు అని తెలిపారు. ఇవి కాకుండా రూ.18,265 రుణాలను గ్యారంటీల రూపంలో మనకు అప్పగించారని చెప్పారు. ఈ రెండూ కలిసి రూ.90,923 కోట్లు అని చెప్పారు. 'కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో తీసుకున్నది రూ.15,118 కోట్లు. ఇవి కూడా కలిపితే మొత్తం రూ.1,06,041 కోట్లు. రిజర్వు బ్యాంకు లెక్కల ప్రకారం ఔట్‌స్టాండింగ్ రూ.3,89,673 కోట్లు, గ్యారెంటీల రూపంలో అప్పు రూ. 38,867 కోట్లు. రెండు కలిపితే రూ.4,28,540 కోట్లు. వీటి నుంచి రూ.1,06,041 కోట్లు తీసేస్తే పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన అప్పు రూ.3,22,499 కోట్లు మాత్రమే. ఇది ఆర్బీఐ రిపోర్టు' అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను దాచి తమపై విష ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ విషప్రచారం చేయడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ రాకముందు రాష్ట్రం పరిస్థితి ఎట్లా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉన్నదో ఆర్బీఐ కాంగ్రెస్ నేతల కండ్లు తెరిపించేలా గణాంకాలతో సహా వివరించిందని పేర్కొన్నారు.



సంకెళ్లు సరికాదు: ఐజీ

సంగారెడ్డి డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ)/ కంది : రైతు హీర్యానాయక్ చేతికి బేడీల ఘటనపై కంది సెంట్రల్ జైల్‌లో గురువారం రాత్రి మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ, సంగారెడ్డి ఎస్పీ రూపేశ్ కలిసి విచారణ చేపట్టారు. ఐజీ మాట్లాడుతూ హీర్యాకు బేడీలు వేయ డం కరెక్ట్ కాదని చెప్పారు. చికిత్స కోసం వికారాబాద్ పోలీసులు తీసుకెళ్లాల్సి ఉం టే, జైలు నుంచి సైబరాబాద్ పోలీసుల కు సమాచారం వెళ్లిందని, వారు వచ్చి తీసుకెళ్లారని తెలిపారు. వారికి హీర్యా నా యక్ లగచర్ల బాధితుడని తెలియక పోవచ్చని, ఏదో కేసులో ఉన్న ఖైదీ అనుకొని ఉండవచ్చని చెప్పారు. ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విచారణలో విస్తుపోయే అంశాలు

హీర్యానాయక్‌ఘటనలో అందరూ ముక్కున వేలేసుకునే అంశాలు వెలుగుచూస్తున్నాయి. లగచర్ల కేసులో నెల రోజులుగా కంది జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న హీర్యానాయక్‌ను బాలానగర్ కేసులో నిందితుడిగా పేర్కొన్నట్టు తెలుస్తున్నది. లగచర్ల ఘటనలో ఏ-2గా ఉన్న సురేశ్ సైతం జైలు నుంచి ఎవరికో ఫోన్‌కాల్స్ చేశాడని పోలీసులు అనుమానిస్తూ ఇదే కోణంలో విచారణ చేపడుతున్నారు. హీర్యానాయక్‌ను సంగారెడ్డి దవాఖానకు తరలించేందుకు కంది జైలు సిబ్బంది ఎస్కార్ట్స్ కోసం వికారాబాద్ జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వాల్సింది పోయి, సైబరాబాద్ పోలీసులకు చెప్పారని, వారు వచ్చి హీర్యాకు బేడీలు వేసి తీసుకెళ్లారని ఉన్నతాధికారులు చెప్పడం అనుమానాలకు తావిస్తున్నది. జైలు అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారా? లేక పొరపాటు జరిగిందా? అన్నది తేలాల్సి ఉన్నది. ఎక్కడి పోలీసులు అయినా రిమాండ్ ఖైదీకి బేడీలు వేసుకొని ఎలా తిస్కెళ్తారన్న ప్రశ్నలు ఉత్పన్నమతువున్నాయి. కాగా హీర్యాను తరలించే సమయంలో జైలు సిబ్బంది కూడా ఉన్నారు. దీన్ని బట్టి చూస్తే హీర్యా బాలానగర్ కేసులో నిందితుడని పొరబడే అవకాశాలే లేవు! మరి పొరపాటు జరిగిందని ఎలా చెప్తారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. హీర్యానాయక్ లగచర్ల బాధితుడు అని తెలిసే అతడికి బేడీలు వేసి తీసుకెళ్లారని, ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు రావడం, సీఎం రేవంత్ సైతం ఆగ్రహం వ్యక్తం చేయడం వల్లే చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇలా'పోలీసుల పరిధి'ని మార్చి చెప్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జైలులో ఉన్న సురేశ్ ఫోన్‌లో మాట్లాడుతూ గుండెనొప్పి వస్తున్నదని లాయర్లు, మీడియాకు చెప్తే గంటల్లోనే బెయిల్ వస్తుందని ఎవరికో చెప్పినట్టు భావిస్తున్నారు. జైలులో సురేశ్‌కు ఫోన్ మాట్లాడే అవకాశం ఎవరిచ్చారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కంది జైలర్ సస్పెన్షన్!: రైతుకు బేడీల ఘటనలో కంది సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడినట్టు తెలిసింది. జైలు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌పై నా విచారణకు ప్రభుత్వం ఆదేశించిన ట్టు సమాచారం. సీఎం ఆదేశాల మేరకు మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ విచారణ జరిపారు. జైలు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌తో పాటు, విధుల్లో ఉన్న జైలర్ సంజీవరెడ్డిని, ఇతర సిబ్బందిని విచారించారు. ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించగా ఈ మేరకు జైలర్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జైలు సిబ్బందితోపాటు బేడీలతో దవాఖానకు తీసుకువెళ్లిన పోలీసులపైనా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సున్నితమైన అంశం లో సరైన సమాచారం ఇవ్వని జైలర్, సూపరింటెండెంట్లపై చర్యలు తీసుకోవాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో జైళ్ల శాఖ డీజీ సూచించడం గమనార్హం.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

సవరణ – 4 DT:12.12.2024

టెండర్ ప్రకటన నెం: B-SG-GS-KAVACH-02-24-25; తేది: 12.09.2024

పైన తెలిపిన టెండర్‌కు మార్పుల వివరాలు దిగువ ఇవ్వబడినవి:

క్ర.సం.	ఈవెంట్ వివరణ	ప్రస్తుతమున్న తేది	సవరించిన విధంగా
1.	టెండర్ ముగింపు తేది, సమయం	27/12/2024న 15:00గం.	10/01/2025న 15:00గం.
2.	బిడ్డింగ్ ప్రారంభ తేది	13/12/2024	27/12/2024

A1586 డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/గతిశక్తి/విజయవాడ

PUB/123/24

THAMARAI INTERNATIONAL SCHOOL
Thamarai Nagar, Karunthattankudi (PO), THANJAVUR & KUMBAKONAM ☎:04362-253360/62/64
www.thamaraischools.org ; careers@thamaraischools.org

WALK IN INTERVIEW

❖ IIT / NEET Faculty
(Physics, Chemistry, Botany, Zoology, Mathematics)
- M.Sc / B.Tech from reputed institutes like IIT/NIT/IISc etc.,(Qualifications as per CBSE norms with 5 years of experience)
- IIT JEE(Main) - ₹ 14,00,000 to 18,00,000
- NEET - ₹ 14,00,000 to 18,00,000
- IIT JEE (Advanced) - ₹ 20,00,000 to 24,00,000

❋ Salary will match with experience, expertise and skills.
❋ Perks like free accommodation, food and Child education will be provided.
❋ Selected Candidates will be given " Offer of appointment " on the spot.

Date : 14th & 15th December 2024 - Between 9:30 am and 5:00 pm
Venue : TAJ MAHAL HOTEL
3-6-784/227, Main Road, Beside Narayanaguda Flyover, Narayanaguda, Hyderabad, Telangana - 500029
☎-040 2763 7835 / 36 / 37 / 38

SECUNDERABAD CANTONMENT BOARD
(Ministry of Defence, Govt. of India)
4-01-001, Court Compound, S.P. Road, SECUNDERABAD-500 003. Tel. No. 040-27808600,
Email ID : ceo.scb2009@gmail.com

HEALTH & SANITATION SECTION
AUCTION NOTICE

It is hereby notified for information of the general public that the uprooted/fallen trees/tree branches (approx.16 tonnes) of the Secunderabad Cantonment area in the premises of Picket Garden, Secunderabad will be disposed of through public auction to be held in the office of the Secunderabad Cantonment Board, SP Road, Court Compound, Secunderabad - 500003, on **19-12-2024 @ 04:00 PM.** The intending contractors will be allowed to visit and inspect the said trees and location in consultation with the Incharge Horticulture. (Mobile No. 9490611187). You are required to visit the office of the Cantonment Board Secunderabad/ office website **"secunderabad.cantt.gov.in"** for further details and terms and conditions. Sd/-

Date: 12-12-2024
Chief Executive Officer
Secunderabad Cantonment Board

సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

చాయ్ దొరకలేదా రేవంత్?

- చాయ్ తాగినంతలోనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు తీరుస్తానంటివి కాదా?
- హామీలు అమలు చేసే దాకా ఎగవేతలరేవంత్ అని నిన్ను పిలుస్తా?
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిద్దాం
- సమగ్ర శిక్ష ఉద్యోగులకు పిలుపు
- అసెంబ్లీ సమావేశాల్లో వారి తరపున పోరాటం: హరీశ్‌రావు

సిద్దిపేట, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ ప్రతినిధి): అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లోనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తీరుస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ముఖం చాటేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలే నిరహార దీక్షకు గురువారం హరీశ్‌రావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేసీఆర్‌ను అధికారంలో నుంచి దించడానికి ఒక గంట ఎక్కువ పని చేయాలని ఆ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగులను రేవంత్‌రెడ్డి కోరారని, అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే సెక్రటేరియట్‌లో కూర్చుని చాయ్ తాగుతూ సమస్య పరిష్కరించుకుందామని హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి సంతకంతో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి అటు రైతులను మోసం చేశాడని, దేవుళ్ల మీద ఒట్టు పెట్టి నాలుగు కోట్ల మంది ప్రజలను మోసం చేశాడని మండిపడ్డారు. బాండ్ పేపర్ల మీద రాసి మరీ హామీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. రూ. 15,000 రైతు భరోసా, రూ.4 వేల ఆసరా పింఛన్, మహిళలకు రూ. 2,500 చొప్పున ఇస్తా అని మోసం చేసిందని నిజం కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతున్నా రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ ఏకశిల పార్కు వద్ద ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సెప్టెంబర్ 13 ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానన్నారని, దానిని గుర్తుచేసేందుకు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులను అరెస్టు చేయడం తగదని హితవు పలికారు.

అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోగా పరిష్కరించాలి

అసెంబ్లీని ముట్టడిస్తే మహిళలు అని కూడా చూడకుండా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో పెట్టావంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తానని గొప్పగా చెప్పిన ప్రజాస్వామ్యం ఇదేనా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోగా ఉద్యోగస్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎగవేతల రేవంత్‌రెడ్డి అన్నందుకు కేసు పెట్టావని, ఇచ్చిన హామీలను ఎగబెట్టినవు కాబట్టే నీ పేరు ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తున్నట్టు చెప్పారు. హామీలు అమలు చేసే వరకు నిన్ను ఎగవేతల రేవంత్‌రెడ్డి అనే పిలుస్తామని, లక్ష కేసులు పెట్టినా బయపడేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలల్లో విషాహారం తిని ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోయారని, నిర్వాహకులకు మెస్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయడం లేదని విమర్శించారు.

బడ్జెట్ కేటాయింపుల్లోనూ మోసం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఏడు శాతం కూడా కేటాయించలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వలంటీర్లను పూర్తిగా తొలగించారని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను ముంచి విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని దుమ్మెత్తి పోశారు. నాలుగు గంటలు అదనంగా పనిచేసి రేవంత్‌రెడ్డి మెడలు వంచుదామని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 16 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర శిక్షా ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

విద్యార్థులకు అన్నం పెట్టలేరా?

- మెస్‌చార్జీలు పెండింగ్‌లో పెట్టిన రేవంత్‌కు శిక్ష వేయాలి
- సబిత, సత్యవతి రాథోడ్‌ను అడ్డుకోవడం దుర్మార్గం
- సిద్దిపేట హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించిన హరీశ్‌రావు

సిద్దిపేట బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న హరీశ్

సిద్దిపేట, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ ప్రతినిధి): రేవంత్‌రెడ్డి పాలనలో గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుకొంటున్న వేలాది విద్యార్థులు ఆగమయ్యారని, ఇప్పటికే ప్రభుత్వం 49 మంది విద్యార్థులను పొట్టన బెట్టుకున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.మూడు లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కనీసం కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతల మీద కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం కాదు.. పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టాలని హితవు చెప్పారు. గురువారం రాత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నెలకొన్న పలు సమస్యలను విద్యార్థులు, వార్డెన్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఆరు నెలలుగా మెస్‌చార్జీలు పెండింగ్‌లో పెట్టిన రేవంత్‌రెడ్డికి శిక్ష వేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను అర్ధాకలితో ఉంచినందుకు ఏడాది విజయోత్సవాలు చేసుకుంటున్నవా? అని సీఎంను ఉద్దేశించి ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు గ్రీన్‌చానల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారని, ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వం మెస్‌చార్జీలు పెండింగ్‌లో పెట్టడంతో హాస్టల్ వార్డెన్లు అప్పులు తెచ్చి విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారని చెప్పారు.

సబిత, సత్యవతిని అడ్డుకోవడం దుర్మార్గం

వికారాబాద్ జిల్లా తాండూరులో ఫుడ్ పాయిజన్ వల్ల దవాఖాన పాలైన విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌ను ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. హాస్టళ్ల నిర్వహణలో తప్పులు బయటపడతాయనే భయంతోనే వారిని అడ్డుకున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడితే, ఇప్పుడు దొడ్డుబియ్యంతో పెడుతున్నారని, అది తినలేక విద్యార్థులు అవస్థ పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.